www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 18 సెప్టెంబర్ 2025

5

తిరుపతి



టిటిడి బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల తిరుపతి దేవస్థానం బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబుకు టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు స్వయంగా సిఎం క్యాంపు కార్యాలయంలో కలిసి అందించారు. ఈవో అనీల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. సిఎం చంద్రబాబుకు టిటిడి వేదపండితులు ఆశీర్వచనం అందజేశారు. తిరుమలలో చేపడుతున్న ఏర్పాట్లను బిఆర్ నాయుడు చంద్రబాబుకు వివరించారు.



పెద్దల కోపం.. సిబ్బందికి శాపం!

అసలు దోషులెవరో ముక్కంటికే ఎరుక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పెద్దల కోపం సిబ్బందికి శాపంలా మారింది. స్కిట్ ఇంజినీరింగ్ కళాశాల ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపుల అంశంలో కోర్టు ధిక్కరణను ఎదుర్కొన్న దేవాదాయ శాఖ అధికారులు ఆ కోపాన్ని కింది స్థాయి ఉద్యోగులపై చూపించి చల్లార్చుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న విజయ సారథి, జూనియర్ అసిస్టెంట్ అన్వేష్‌లు సస్పెన్షన్ కు గురికాగా, ఏఈవో లోకేష్‌కు మెమో జారీ చేశారు. అయితే ఉద్యోగుల తొలగింపు అంశం నాణేనికి రెండో వైపులా పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వివరాల్లోకి పోతే.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల పూర్తిగా మూతపడ్డాక అక్కడ పనిచేస్తున్న 31 మంది టీచింగ్, 36 మంది నాన్ టీచింగ్, 26 మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 2019 నుంచి పలు దఫాలుగా తమకు రావలసిన జీతాలు, బకాయిలపై కోర్టును ఆశ్రయించారు. నాన్ టీచింగ్ విభాగంలో 16 మంది 2019లో కోర్టుకు వెళ్లి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి జీతాలు, బకాయిలు సాధించారు. దీంతో తక్కిన నాన్ టీచింగ్ ఉద్యోగులు కూడా 2020లో కోర్టును ఆశ్రయించారు. దీంతో శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులు కూడా కోర్టు మెట్లు ఎక్కారు. ఓ హైయర్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ప్లీడర్ ను ఆశ్రయించి నాన్ టీచింగ్ ఉద్యోగులకు వ్యతిరేకంగా హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. అయితే కోర్టు నాన్ టీచింగ్ ఉద్యోగులకు అనుకూలంగా తీర్పునివ్వడంతో ముక్కంటి ఆలయ అధికారులు సుప్రీం కు వెళ్లారు. నాన్ టీచింగ్ ఉద్యోగులు సైతం సుప్రీమ్ ను ఆశ్రయించడంతో చేసేదిలేక మిగిలిన వారికి సైతం ఆలయమే 2021 వరకు జీతాలు చెల్లించింది. అయితే ఇదే అదునుగా కోర్టును ఆశ్రయించని టీచింగ్ ఉద్యోగులు కొంతమంది అప్పటి ప్రిన్సిపాల్, ఈవోల సహకారంతో వారికి రావాల్సిన జీతభత్యాలను సాధించుకున్నారు. అయితే ఇక్కడే అసలు సమస్య వచ్చి పడింది. టీచింగ్ విభాగంలో పనిచేసే ఉద్యోగులకు కొంతమందికే న్యాయం జరగడంతో రాజ్ కుమార్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి కోర్టును ఆశ్రయించారు. వారికి పిఆర్సి అమలు చేయాలని 2021 లోనే కోర్టు ఆదేశించింది. అయితే అప్పటి నుంచి ఈ అంశాన్ని ముక్కంటి ఆలయ అధికారులు నాన్చుతూ వస్తున్నారు. నాలుగేళ్లయినా ఇద్దరు ఉద్యోగుల పిఆర్సి అంశంపై శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈ నెల 12వ తేదీన ఈవో బాపిరెడ్డికి, దేవదాయ శాఖ కమిషనర్, ప్రస్తుత స్కిట్ కళాశాల ప్రిన్సిపల్ కు కోర్టు నోటీసులు జారీ చేసింది.



ఆ మేరకు ఈవో, ప్రిన్సిపల్ కోర్టుకు కూడా హాజరు అయ్యారు. అయితే గోటితో పోయే అంశాన్ని కోర్టు దాకా తెచ్చి తనకు అవమాన భారం మిగిల్చారంటూ దేవదాయ శాఖ కమిషనర్ ముక్కంటి ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆ కోపానికి కాస్త ముక్కంటి ఆలయ కింది స్థాయి ఉద్యోగులు బలయ్యారంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే కోర్టు దాకా వెళ్లిన స్కిట్ టీచింగ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిల అంశంలో శ్రీకాళహస్తీశ్వరాలయ అధికారులు అంతే స్థాయిలో జవాబు ఇచ్చారు. అయితే కోర్టు ధిక్కారణ అంశంలో కిందిస్థాయి ఉద్యోగులను మాత్రమే బలి చేయడం వెనక, మరి అసలు సూత్రధారులు ఎవరో అనేది ముక్కంటికే తెలియాలి.



బిల్డింగ్ పైనుంచి పడి 'లా' విద్యార్థి మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి నగరంలో విషాదం నెలకొంది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాసపురంలోని అంబేద్కర్ లా కాలేజీలో నాలుగో సంవత్సరం చదువుతున్న స్టీఫెన్ బిల్డింగ్ పైనుంచి కింద పడి మృతిచెందాడు. అతను తమిళనాడు రాష్ట్రానికి చెందిన స్టీఫెన్‌గా గుర్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాదవశాత్తు జరిగిందా? ఆత్మహత్య చేసుకున్నాడా? అనికేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిటిడిలో సీపీఎస్ రద్దు చేసేవరకూ పోరాటం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టిటిడిలో సిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాడతామని టిటిడి సిపిఎస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. టిటిడి ఫ్రంట్ నాయకులు గోల్కొండ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాటా గుణశేఖర్ మాట్లాడుతూ 2004లో సిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టినపుడే తాము వ్యతిరేకించామన్నారు. ఈ 21 సంవత్సరాల్లో సిపిఎస్ ఉద్యోగులు మరణించిన వారి కుటుంబాలు దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారన్నారు. ఉద్యోగి తమ వేతనంలో 10శాతం చెల్లించినా ఉద్యోగ విరమణ తరువాత రెండుమూడువేల రూపాయలకు మించి పెన్షన్ రావడం లేదన్నారు. ఉద్యోగి డబ్బులను షేర్ మార్కెట్లో పెట్టి ఉద్యోగుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందన్నారుఏ. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ఢిల్లీ నుంచి అమరావతి వరకూ అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా చనిపోయిన ఉద్యోగి కుటుంబానికి మినిమం పెన్షన్ గ్రాడ్యుటీ లాంటి హక్కులు సాధించామన్నారు. రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, టిటిడిలో దాదాపు మూడువేల మంది వరకూ సిపిఎస్ ఉద్యోగులు ఉన్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీము అమలు చేయకుండా గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ అని, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అని ఉద్యోగులను మభ్యపెడుతోందన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలయ్యే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు.టిటిడి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులందరూ మద్దతుగా ఉంటారన్నారు.

నూతన కార్యవర్గం ఏకగ్రీవం



టిటిడి సిపిఎస్ గౌరవాధ్యక్షులుగా ప్రసాదరావు, గౌరవ సలహాదారులుగా వెంకటేశం, అధ్యక్షులుగా దయాకర్, ప్రధాన కార్యదర్శిగా వెంకట మునిరాజు, కోశాధికారిగా తిరుమలమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీలక్ష్మి, రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవికుమార్, హనుమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా నరేష్, మునికిరణ్‌కుమార్, మధుసూదన్‌రావు, శంకరప్ప, సువర్ణరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా హేమచంద్ర, కె.ధనంజయ, కుమార్, నరేష్‌కుమార్, గోవర్ధన్, శ్రీనివాసులు, నరసింహులు తదితరులతో ఏకగ్రీవంగా కమిటీ ఎంపికయ్యింది.

పూడి పిహెచ్‌సిలో పనిభారం

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు)

గ్రామాల్లో నివసించే ప్రజల ఆరోగ్య బాధ్యతలను పర్యవేక్షించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఉద్యోగులకు వారానికి ఒక రోజన్నా సెలవు దినం ఉంటుంది. కానీ వీరు మాత్రం నెలలో 30 రోజులూ విధులు నిర్వహించాల్సిన పరిస్థితి. గ్రామాల్లో వారి పరిధిలో ఉన్న గర్భవతుల ఆరోగ్యం మీద ప్రధానంగా దష్టి ఉంచి వారికి ఎప్పటికప్పుడు ఆరోగ్య సలహాలు ఇవ్వడం, అవసరమైతే వారి పంచాయతీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్లి వైద్యసేవలు అందిస్తుంటారు. అలాగే గ్రామాల్లో ఉన్న పసిపిల్లలకు టీకాలు వేయించడం, ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి నీటి తొట్టెలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలియజేయడం, ప్రతి శుక్రవారం డ్రై డే వంటి కార్యక్రమాలు నిర్వహించటం చేస్తుంటారు. ఇంత పని చేస్తున్నప్పటికీ కొన్ని పంచాయితీల్లో వీరికి అధిక పని భారం మోపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పూడి పంచాయతీ గ్రామ సచివాలయ పరిధిలో పూడి, కొన్నలి, పిన్నలపాడు, శేషమనాయుడు కండ్రిగ గ్రామాలు ఉన్నాయి. నలుగురు ఆశా వర్కర్లు ఉన్నారు. వీరికి పూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధిక పనిభారం మోపుతున్నారని తెలుస్తోంది. ఈ విషయమై కాసరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి మాధవ్‌ను వివరణ కోరగా పూడి పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులునిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి గత కొద్దిరోజులుగా మెటర్నిటీ సెలవులోఉన్నారని, రెండు రోజుల క్రితమే విధులకు హాజరయ్యారని తెలిపారు. ఆమె లేని కారణంగా ఆస్పత్రి మూసివేయకుండా ఎఎన్ఎంను, ఆశావర్కర్లను ఉంచామన్నారు. ఆశా వర్కర్లకు సచివాలయ పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ పని చేయాలంటూ అధిక పని భారం మోపడం సరికాదని సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య అన్నారు.



క్వారీలకు అనుమతి వద్దు : సిపిఎం

ప్రజాశక్తి - కెవిబిపురం

మండలంలోని మారుమూల ప్రాంతాలైన బ్రాహ్మణపల్లి, గుంటిపేడు, అంకయ్యగుంట, గురుకుల కండ్రిగ, కాళంగి, బక్కపోతులగుంట, కర్లపూడి గ్రామాల్లో కొండ ప్రాంతానికి ఆనుకుని ప్రజలు నివాసం ఉంటున్నారు. అయితే కొండలను క్వారీలకు అనుమతి ఇవ్వడం వల్ల సమీప ప్రజలు పేలుళ్లతో, దుమ్ముధూళితో అనారోగ్యం పాలవుతున్నారు. గతంలో త్రివేణి క్వారీకి అనుమతి ఇచ్చారు. వాటినుంచి వస్తున్న దుమ్ముదూళి తాగునీటిలోకలిసిపోవడంతో ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ క్వారీతోనే జనం ఇబ్బందిపడుతుంటే, మరో క్వారీకి భూమిపూజ చేస్తున్నారన్న విషయం తెలియడంతో గ్రామస్తులు బెంబేలెత్తుతున్నారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కెవిబిపురం మండల కేంద్రంలో క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దని, ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా అధికారులు నిర్ణయాలు తీసుకుంటే పెద్దఎత్తున ధర్నా చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.బుధవారం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్‌రెడ్డికి, తహశీల్దార్ రోశయ్యకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమణయ్య, వెంకటేశు, బాలయ్య, గోపి పాల్గొన్నారు.

గంగమ్మగుడి చైర్మన్ మహేష్ యాదవ్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయ చైర్మన్ గా నియమితులైన నైనార్ మహేష్ యాదవ్ ను బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ తన అభివద్ధికి నిత్యం వెన్నంటే ఉండి ప్రోత్సహించిన జర్నలిస్టులకు ఎప్పటికీ రుణపడి ఉంటానని, జర్నలిస్టుల అభివద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తున్నానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మురళి, బాలచంద్ర పాల్గొన్నారు.

శ్రమ విలువే 'సింధూరం'

ప్రజాశక్తి - తిరుపతి సిటి



శ్రమ విలువను, మానవ నాగరికత పరిణామ క్రమాన్ని మార్క్సిస్టు ప్రాపంచిక దక్పథంతో కవితాత్మకంగా రచించిన దీర్ఘ కవితా గ్రంథం 'సిందూరం' అని వక్తలు విశ్లేషించారు. సీనియర్ జర్నలిస్ట్ ఉన్నం వెంకటేశ్వర్లు , ఉష దంపతులు రచించిన 'సిందూరం' (పెట్టుబడికి కవితల కట్టుబడి) కావ్యం పై బుధవారం సాయంత్రం తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో సీకె నారాయణ రెడ్డి గ్రంథాలయ కన్వీనర్ మునిరాజు అధ్యక్షతన చర్చా గోష్ఠి జరిగింది. ఈ చర్చా గోష్ఠిలో సీనియర్ జర్నలిస్ట్ రాఘవ 'సిందూరం' కావ్యాన్ని పరిచయం చేయగా, ఎస్ వీ యూనివర్సిటీ ఓ.ఆర్.ఐ డైరెక్టర్ ఆచార్య పీ.సీ. వెంకటేశ్వర్లు సమీక్షించారు.

మనిషి యుద్ధాల నుంచి, సంక్షోభాల నుంచి, వర్గ విభేదాల నుంచి, హింస నుంచి, కన్నీళ్ళ నుంచి, అజ్ఞానం నుంచి శాశ్వతంగా విముక్తి పొందే మార్గాన్ని చూపించిన కారల్ మార్క్స్ ' క్యాపిటల్ ' గ్రంథ సారం 'సిందూరం' లో కనిపిస్తుందని వివరించారు. చాలా కఠినంగా ఉండే ఆర్థిక విషయాలను చాలా సరళంగా కవిత్వ రూపంలో ఉన్నం వెంకటేశ్వర్లు, ఉష కలిసి రాయడం అభినంద నీయ మన్నారు . ఈ చర్చా గోష్ఠిలో ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్ ఆకుల మల్లేశ్వర్ రావు, కవులు, రచయితలు డాక్టర్ ఎన్. ధర్మయ్య, డాక్టర్ గాలి గుణశేఖర్, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, కిరణ్ క్రాంత్ చౌదరి, అంకమ నాయుడు, టెంకాయల దామోదరం, గొడుగుచింత గోవిందయ్య, జెవివి జిల్లా కార్యదర్శి రెడ్డెప్ప, బాలోత్సవం అధ్యక్షులు నడ్డినారాయణ, డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా...

ఎస్వీయూ పరిధిలో సర్టిఫికెట్లు మంజూరు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఫీజు బకాయిల కారణంగా టీసీ ఇవ్వలేదని, సోమవారం వినోద్ అనే విద్యార్థి అర్ధనగ్నంగా చాంబర్ బయట కూర్చుని ఆందోళన చేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై ఉన్నత విద్యా మండలి నుంచి ఇంచార్జ్ వైస్ ఛాన్సిలర్ అప్పారావుకు ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఇంచార్జీ విసి అప్పారావు మంగళవారం అన్ని కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించి, ఫీజులతో సంబంధం లేకుండా టీసీలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. దాంతో వినోద్ కుమార్, వీరేష్ అనే విద్యార్థులకు ఆర్ట్స్ కాలేజీ యాజమాన్యం ఫీజు బకాయిలు ఉన్నప్పటికీ సర్టిఫికెట్లు మంజూరు చేసింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

ఉత్తర్వులు జారీ చేయాలి : ఎస్ఎఫ్ఐ



పోరాటంతో సర్టిఫికెట్లు సాధించుకున్న విద్యార్థులు

అక్బర్, రవి, యూనివర్సిటీ కో కన్వీనర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. సైన్స్‌క ఆలేజీ అధికారులు వీసీ ఆదేశాలను పట్టించుకోలేదని, టీసీ కోసం వచ్చిన విద్యార్థులను ఫీజు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని పట్టుబడుతున్నారన్నారు. ప్రిన్సిపాల్ పద్మావతితో వాగ్వాదానికి దిగారు.

అయితే ఆమె సమాధానం ఇస్తూ వీసీ నుంచి ఎలాంటి ఉత్తర్వులు తమకు రాలేదని, ఖచ్చితంగా ఫీజులు చెల్లిస్తేనే టీసి ఇస్తామని చెప్పారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య అప్పారావు స్పందించి అన్ని కళాశాలలకు వెంటనే ఉత్తర్వులు పంపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పరిశుభ్రత జీవనవిధానంలో భాగం కావాలి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

పరిశుభ్రత మన జీవనవిధానంలో భాగం కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కారకంబాడి రోడ్డులోని సబ్ రిజిస్ట్రార్ కాలనీలోని పార్క్ నందు పరిశుభ్రత చేపట్టి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. పార్కులో మొక్కలను ఎమ్మెల్యే, కమిషనర్ నాటారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0 లో భాగంగా స్వచ్ఛత హి సేవ ను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. వ్యక్తిగత శుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమని ఆయన తెలిపారు. స్వచ్ఛత అంటే కేవలం చెత్తను తొలగించడం కాదని, మన ఆలోచనల్లో, మన జీవన విధానంలో పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం అని అన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ త హి సేవ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 2వ తేదీ వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికష్ణ, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య పాల్గొన్నారు.



'పిఎంఎవై 2.0' హౌసింగ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పోస్టర్లను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పై ప్రజల్లో అంగీకార్ ప్రోగ్రాం ద్వారా అవగాహన కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు పి.ఎం.సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద ప్రభుత్వం సబ్సిడీతో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హౌసింగ్ డి.ఈ. మోహనరావు, పి.ఎం.ఏ.వై. ప్రతినిధులు డాక్టర్ కాటమరాజు, సంధ్య, హౌసింగ్ ఇంచార్జ్ ఏఈ లు సంతోష్, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

గడువులోపు రీసర్వే పూర్తవ్వాలి

నగర పరిధిలో నిర్వహిస్తున్న రీ సర్వే (నక్ష) పనులు గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ భూముల రిసర్వే పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నక్ష (రిసర్వే) కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీసీపీ ఖాన్, ఏసిపి లు మూర్తి, మధు, సర్వేయర్ కోటేశ్వర రావు, గురువా రెడ్డి ఉన్నారు.



ఆచార్య విజయ్‌భాస్కర్‌రావుకు అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని భౌతిక శాస్త్ర విభాగంలో సీనియర్ ఆచార్యులుగా పనిచేస్తున్న ఆచార్య ఎస్ విజయభాస్కరరావును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వర్సిటీలోని విద్యార్థి సంఘాల నేతలు డాక్టర్ పర్చూరు నారాయణ, మాధవ్ కష్ణ, డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి, బోధనేతర సంఘం నేతలు శ్రీధర్, సుబ్రహ్మణ్యం, పీకే సుబ్రహ్మణ్యం తదితరులు ఆయన ఛాంబర్‌కు వెళ్లి దుశ్శాలువతో పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ మనోజ్ కుమార్ సింగ్, మురళి, జాడ లక్ష్మీనాత్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఎస్వీఎఫ్ గౌరవ సలహాదారు కల్లూరు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్వీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన అభ్యర్థులందరూ 18వ తేదీన గురువారం ఉదయం 7 గంటలకు చదలవాడ రమణమ్మ ఇంజనీరింగ్ కళాశాల, రేణిగుంట రోడ్డు, తిరుపతి వద్ద తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా, విజయవాడ సమావేశానికి ప్రయాణ సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు కేటాయించినట్లు తెలిపారు.

వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి నగరంలో వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేలా నగరపాలక సంస్థ ఆలోచన చేసి కార్యాచరణ ప్రారంభించాలని, లేకపోతే భావితరాలకు నీటి ఎద్దడి తప్పదని గొడుగు చింత గోపి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ తిరుపతి నగరంలో చిన్నపాటి వర్షం కురిసిన రోడ్లంతా జలమయం అవుతున్నాయని, వర్షపు నీటిని సమగ్రమైన పద్ధతిలో వినియోగించుకోవడానికి సమీపంలోని ఆక్రమణలకు గురవుతున్న చెరువులకు అనుసంధానం చేస్తే భావితరాలకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ దగ్గర, కర్నాల వీధిలోని అండర్ సబ్‌వే వర్షపు నీటితో నిండిపోవడం మూలాన ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. ఇలాంటి పరిస్థితి ఉత్తరాదిలో ఉంటే అక్కడి అధికారులు మంచి ఆలోచన చేసి సబ్వే పైభాగాన్ని షెడ్డు రూపంలో రేకులను అమర్చి నీటిని సబ్వే ప్రాంగణంలోకి పోకుండా చేశారన్నారు. తిరుపతిలో కూడా సబ్వే పైభాగాన్ని సోలార్ ప్యానల్ తో ఏర్పాటు చేసి, సబ్వే ప్రారంభంలో, ముగింపులో చిన్నపాటి వేగనిరోధకాలను ఏర్పాటు చేయగలిగితే ఇటు సౌర విద్యుత్ వినియోగంతో పాటుగా, సబ్వే లోపలికి వర్షపు నీరు చేరకుండా అడ్డుకట్ట వేయచ్చన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సుబ్రహ్మణ్యం, బాబు, విజయ్ బాబు, కాంతారావు పాల్గొన్నారు.

మామండూరు తుడా లేఔట్ సమస్య పరిష్కారం


ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మామండూరు తుడా లేఔట్ సమస్య పరిష్కారమయ్యింది. చంద్రగిరి మండలం మామండూరులోని తుడా లేఔట్ లో 139 ప్లాట్స్ ఉన్నాయి. గత ప్రభుత్వం ఈ స్థలం 22 ఏ లో ఉందని చెప్పకుండా లేఅవుట్ వేసి కస్టమర్లకు విక్రయించారు. దీంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆగిపోయింది. లేఔట్ స్థలానికి మ్యాపింగ్ కి మధ్య వ్యత్యాసం ఉండడంతో ఫ్లాట్స్ కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. బుధవారం తుడా కార్యాలయంలో ఫ్లాట్స్ కొనుగోలుదారులతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి , తుడా వీసి, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సమావేశం నిర్వహించి పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా

పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ



వారు తమ రెండేళ్ల నిరీక్షణకు తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వంద రోజుల్లోనే డాలర్స్ దివాకర్ రెడ్డి పరిష్కరించడంతో ఘనంగా సత్కరించారు.



ధాన్యం దళారుల పాలు

ప్రజాశక్తి -ఏర్పేడు

వరి నాట్లు నుంచి ధాన్యం అమ్మకాలు వరకు రైతులు అడుగడుగునా ఆందోళనతో జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన ఓ మోస్తారు వర్షానికి కోత దశలో ఉన్న వరి పంటను కాపాడుకునేందుకు కొందరు రైతులు అవస్థలు పడగా ధాన్యం రాశులు తడిచి పోకుండా ఉండేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తడిచిన ధాన్యాన్ని గోవిందవరం– ముసలి పేడు ప్రధాన రహదారి వెంబడి రైతులు ఇలా పట్ట కప్పి తీసి ఆరపెట్టుకొని వ్యాపారులు కోసం ఎదురు చూస్తుండటం కనిపించింది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు నామ మాత్రపు ధరలకు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడంతో ఈ ఏడాది రైతులకు కన్నీళ్లే మిగలనుంది.

నేడు డిసెంబర్ దర్శన కోటా విడుదల

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన డిసెంబర్ నెల కోటాను 18న గురువారం ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. అంగ ప్రదక్షిణ టోకెన్లను ఈ నెల నుండి ఆన్ లైన్ లో ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా జారీ చేయనున్నారు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. డిసెంబర్ నెలకు సంబంధించిన శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు.

మీడియా రైటింగ్‌పై కొత్త పుస్తకం విడుదల

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం "రైటింగ్ ఫర్ న్యూస్ పేపర్ రేడియో అండ్ టెలివిజన్ " అనే కొత్త పుస్తకాన్ని బుధవారం వర్సిటీ వీసీ ఆచార్య వి. ఉమ, కుల సచీవులు ఆచార్య ఎన్. రజిని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని కమ్యూనికేషన్, జర్నలిజం విభాగం ప్రొఫెసర్ బిఎన్. నీలిమ రచించారు. ప్రొఫెసర్ నీలిమా ఇప్పటికే రెండు పుస్తకాలు ప్రచురితమయ్యాయి. తాజా ప్రచురణ, పత్రికలు, రేడియో, టెలివిజన్ మీడియాలో రాయడంలో జర్నలిస్టులు, మీడియా ప్రొఫెషనల్స్ కు మార్గదర్శకంగా ఉంటుందన్నారు.



విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



విద్యార్థులు పాఠ్య పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

ప్రజాశక్తి-పాకాల: విద్యార్థుల స్థాయికి తగ్గట్టు బోధించినప్పుడే ఆ విద్యార్థి బాగా అర్థం చేసుకుంటాడని పాకాల ఎంఈఓ బాబ్జి అన్నారు. ఆయన బుధవారం మండలంలోని పోల వరపు ఇండ్లు, బందార్ల పల్లి, మల్లెల చెరువు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠం చెప్పేటప్పుడు ఉపాధ్యాయులు అవసరమైన సందర్భంలో బెంచ్ కుర్చీని చెప్పితే ఆ విద్యార్థులకు బాగా అర్థం అవుతుందన్నారు. భాషపై పట్టు కలిగించేలా విద్యను బోధించాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థు ల వద్ద పద్యాలు చెప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధాదేవి, సునీల్, సిఆర్‌పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 80 మందికి బుధవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి నెల 3 వ బుధవారం చెన్నైకి చెందిన అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది గూడూరు కి వచ్చి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కంటి శుక్లం ఆపరేషన్లు అవసరమైన వారిని చెన్నైకి తీసుకెళ్లి ఉచిత ఆపరేషన్ చేస్తారని పేర్కొన్నారు. ఇదేవిధంగా ఎంతో మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు సురేష్ బాబు, దాము ప్రతాప్, సుబ్బారావు, ఆనంద్, మల్లికార్జున్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి- వాకాడు: మండల పరిధిలోని ముట్టెంబాక గ్రామంలో బుధవారం ఉదయం నిర్వహించిన గ్రామీణ ఉపాధి పనులను ఆ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. పనుల నిర్వహణ, కొలతలు పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ కనీస వేతనం అందేలా పనులు నిర్వహించాలని సూచించారు. పనుల నిర్వాహణ పై పీడీ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీ వెంట ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో విజయమ్మ ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కోర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై బుధవారం అవగాహన కల్పించారు. కోర్ ప్రతినిధి తులసి మాట్లాడుతూ ఎయిడ్స్‌పై అవగాహన కోసం కరపత్రాలు పంపిణీ చేసి ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది? అనే దానిపై అవగాహన, నివారణ మార్గాలపై సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమంత్, ఆశ్రిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భారతి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



వివిధ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల ఎస్‌జిఎఫ్ ఎంపిక పోటీలలో అండర్ 14 బాలబాలికలు అండర్ 17 బాల బాలికలకు కోకో, బ్యాడ్మింటన్, యోగా పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపారు. ఎంపికైన విద్యార్థులు డివిజనల్ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల కోఆర్డినేటర్, పీడీ గోపికృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు జయప్రకాష్, మోహన్, గుర్రప్ప, వేలు, కేశవులు మోహన్, షంషుద్దీన్, శివ, ఆరుముగం, రాజశేఖర్, సుబ్రమణ్యం, రేఖ, గోవిందమ్మ పాల్గొన్నారు.

'టీటీడీ దేవుళ్లపై రాజకీయాలొద్దు!'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ధార్మిక క్షేత్రం తిరుపతిలో హిందూ దేవుళ్లపై వైసీపీ నేతలు రాజకీయం చేయడం మానుకోవాలని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టరు ఎం.ఉమేష్ రావు బుధవారం హితవు పలికారు. ప్రయివేట్ వ్యక్తులు తెచ్చి పడేసిన శనీశ్వరుడి రాతి విగ్రహాన్ని చూసి మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడీ చైర్మన్ భూమన మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. దేవుళ్ళ పేరిట హిందువులను రెచ్చగొట్టి, కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే చర్యలను ప్రజలు విశ్వసించరని హితోపదేశం చేశారు. మిన్నల్ రవి, భాస్కర్, మునిరాజా, వజ్రం కిషోర్, కోటా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: 'స్వస్త్ నారి సశక్త్ అభియాన్' ద్వారా మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్త్ నారి సశక్త్ అభియానన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్, ఆరోగ్య అధికారి వెంకటేశులు, టిడిపి మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు పాల్గొన్నారు.

ఏర్పేడు: స్వస్థ నారీ-సశక్త్ పరివార్ అభియాన్‌ను ఏర్పేడు పిహెచ్‌సి పరిధిలో బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నల్లపాల్యం శివయ్య విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కే సంధ్యలక్ష్మి ,విజయలక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

చిల్లకూరు: మండల పరిధిలోని చింతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ఎన్ ఏడుకొండలు తన సిబ్బందితో కలిసి స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌ను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారి బి సుమ నాయకులు కొమ్మరి సాయిబాబా, మేకల కిషోర్, పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్(తొట్టంబేడు): మండలంలోని కాసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్ద కనపర్తి ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలలో బుధవారం స్వస్థక్ పరివార్ అభియాన్‌ను ప్రారంభించారు. 126 మందికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి మాధవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శివకుమార్, సూపరువైజర్ గౌరీ, బాష, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్‌ను ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని పుత్తూరు మండలంలోని యూపిహెచ్ సి గోవిందపాలెం, పిహెచ్‌సి పిఆర్ మంగళం పరిధిలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపరువైజర్ పి సంధ్య, సూపరువైజర్, శ్రీదేవి, అనిత , యూపిహెచ్‌సి డాక్టర్లు పాల్గొన్నారు.

నాయుడుపేట: నాయుడుపేటలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో బుధవారం ప్రారంభించారు. టిబి(క్షయ) గురించి మాట్లాడారు. వారితో పాటు టిబి కంట్రోలింగ్ సూపరువైజర్ బొమ్మన రమణయ్య ల్యాబ్ సూపరువైజర్ ఎన్ రాజా విక్రమ్ మాట్లాడారు. ముఖ్య అతిథిగా పట్టణ టిడిపి నాయకులు పసల గంగా ప్రసాద్ హాజరయ్యారు.

బ్రహ్మోత్సవాల భద్రతపై సమీక్ష

ప్రజాశక్తి - తిరుమల సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టీటీడీ సీవీఎస్ఓ మురళీకృష్ణ ఆధ్వర్యంలో టీటీడీ విజిలెన్స్, జిల్లాపోలీసు, టీటీడీ అధికారులతో తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో బుధవారం సాయంత్రం సమన్వయ సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్, శ్రీవారి వాహన సేవలలో వినియోగించే వివిధ వాహనాల పటిష్టత, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వంటి అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా తిరుమల తిరుపతిలో పార్కింగ్ ఏర్పాటు, ఘాట్ రోడ్లలో వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికా బద్ధంగా చర్యలు, ఎలక్ట్రికల్ కటౌట్లు, ఎల్ఈడి స్క్రీన్ల పటిష్టత తనిఖీ, వాహన సేవలకు వినియోగించే వాహనాల ఫిట్‌నెస్, ధృవత్వం పరిశీలన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ పాల్గొన్నారు.

ఈ పాస్ మెషిన్లు పంపిణీ

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలోని 30 రేషన్ షాపు డీలర్ల కు పాత ఈ పాస్ మెషిన్లు వాపసు తీసుకొని కొత్త ఈ పాస్ మెషిన్లను వాకాడు ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద తహశీల్దార్ ద సయ్యద్ ఇక్బాల్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ పాల్గొన్నారు.

జెండా మహోత్సవం ప్రశాంతంగా నిర్వహించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఆంజనేయ స్వామి జెండా మహోత్సవాన్ని ప్రశాంతమైన వాతావరణంలో ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని రోటరీ భవనంలో జెండా ఉత్సవ కమిటీ సభ్యులతో డీఎస్పీ గీతా కుమారి ఆధ్వర్యంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జెండా మహోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, డీజేల వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని దీన్ని దృష్టిలో ఉంచుకుని పోలీసులకు సహకరించాలని సూచించారు. రౌడీయిజం చేసినా, భక్తులకు ఇబ్బంది కలిగించిన సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దారు ఆర్వి ప్రసాద్, సిఐలు శేఖర్ బాబు, కిషోర్ బాబు, శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ మహేష్, ఎలక్ట్రికల్ ఏఈ ఏడుకొండలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూముల నష్టపరిహారం చెల్లింపుపై గ్రామ సభ



రైతుల రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దారు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అలత్తూరు, భావని శంకరపురం , కొత్తపాలెం గ్రామాలలో ఏపీఐఐసీ భూముల నష్టపరిహారం చెల్లింపుపై తహశీల్దారు శ్రీదేవి బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సుమారు 2,095 ఎకరాల భూములకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో రైతులకు భూ నష్టపరిహారం చెల్లించారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీఐఐసీ భూముల్లో లింక్ రోడ్ల పనులు శరవేగంగా సాగాయి. అయితే కొంతమంది రైతులకు ఇంతవరకు నష్టపరిహారం అందకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాగా ఏపిఐఐసి భూముల పరిస్థితి మారింది. దీనిపై స్పందించిన తహశీల్దారు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పట్టాదారు పాసు పుస్తకాలను పరిశీలించి ఎవరెవరి పేర్లు జాబితాలో ఉన్నాయో వారిని విచారించి వారి వద్ద ఆధారాలు సేకరించారు. పై అధికారులకు పంపి త్వరలో రైతులకు పరిహారం అందేలా చూస్తామన్నారు. రైతులు మాట్లాడుతూ అధికారులు త్వరగా పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది విఆర్ఓ భాస్కర్, కంప్యూటర్ ఆపరేటర్ గురునాథం, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా అంగీకార్ -2025 వాల్ పోస్టర్‌ను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బుధవారం ఆవిష్కరించారు. పుత్తూరు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఈ రోజుకి పీఎం ఏవై 2.0 పథకం ప్రారంభించి ఏడాది అయిన సందర్భంగా పిఎంఏవై ఆవాస్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు తెలపడం, ఉచిత విద్యుత్ యోజన ప్రయోజనాలను లబ్ధిదారులకు చేరవేయడం, కొత్తగా నిర్మించబడిన ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించడం వంటి విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ గృహ నిర్మాణ సంస్థ , టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

యోగా, చెస్‌లతో మానసిక ఏకాగ్రత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: యోగా చెస్ క్రీడలతో ఏకాగ్రత సాధ్యమవుతుందని మండల విద్యాశాఖ అధికారి భువనేశ్వరి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి యోగ, చెస్ పోటీలను నిర్వహించారు. అండర్ -14 అండర్-17 విభాగాల కింద నిర్వహించిన ఈ పోటీలను ఎంఈఓ ప్రారంభించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కిషోర్ మండల కోఆర్డినేటర్ జేమ్స్, ఎంఈఓ-2 బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, పీడీలు రమణ, వెంకటముని, ఇందిర పాల్గొన్నారు.

నారాయణలో వర్చువల్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ సులభంగా అందించేందుకు వర్చువల్ ల్యాబ్‌ను ప్రారంభిస్తామని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది పేర్కొన్నారు. ఈ వర్చువల్ ల్యాబ్స్ ప్రోగ్రామ్ విజయవంతంగా నిర్వహించడానికి కళాశాల డైరెక్టర్ డాక్టరు బి దత్తాత్రేయ శర్మ, డీన్ (ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్) డాక్టరు కె విశ్వక్సేన రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టరు వి రవి ప్రసాద్, విభాగాధిపతి డాక్టరు వై నీరజ, ఇతర అధ్యాపకులు ప్రత్యేకంగా సమన్వయం చేసి, విద్యార్థులకు అనేక ఉపయోగకరమైన విషయాలను పరిచయం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ , విభాగాధిపతి మాట్లాడుతూ వర్చువల్ ల్యాబ్స్ వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ సులభంగా లభిస్తుందని, ఇది భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలకు దోహద పడుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన రిసోర్స్ పర్సన్స్, నిర్వాహకులు, ఏవో కొండారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

ముగిసిన డిసిఎంఎస్ చైర్మన్ అంత్యక్రియలు

ప్రజాశక్తి -పాకాల, చంద్రగిరి: ఉమ్మడి చిత్తూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్, చంద్రగిరి టిడిపి అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం పనపాకం పంచాయతీ గడ్డం వారి పల్లిలో బుధవారం సాయంత్రం ముగిశాయి. టిడిపిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి గుర్తింపు పొంది కొద్దికాలంలోనే డీసీఎంఎస్ చైర్మన్ స్థాయికి ఎదిగిన నాయకుడిగా సుబ్రహ్మణ్యం నాయుడుకి ఆ పార్టీలో మంచి గుర్తింపు వుంది. గత కొంత కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ చెన్నైలో చికిత్స పొందుతూ మంగళవారం తుది శ్వాస విడిచాడు. చంద్రగిరి ఎమ్మెల్యే ఆయన ఆరోగ్య పరిరక్షణకు శతవిధాల కృషి చేశారు. అయినా ఫలితం లేకుండా పోయింది. జిల్లాలోని పలువురు నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబీకులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బుధవారం సాయంత్రం వందలాదిమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజల సమక్షంలో ఆయన భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు. తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

అమ్మవారికి సారె సమర్పణ

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్ (తొట్టంబేడు): మండలంలోని చియ్యవరంలో వెలసి ఉన్న వేమాలమ్మ ఆలయ కుంభాభిషేకంలో బుధవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని సారె సమర్పించారు. ఆమె మాట్లాడుతూ పోలేరమ్మ జాతర అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ప్రతి కుటుంబం శాంతితో సుభిక్షంగా ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, టిడిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థినికి బంగారు పతకం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సిసి విద్యార్థిని రుక్మిణి జాతీయస్థాయి తల్ సైనిక్ క్యాంప్ 2025 లో టెంట్ పిట్చింగ్ విభాగంలో తన బృందంతో కలిసి బంగారు పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ తెలిపారు. పలువురు అధ్యాపకులు ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ, ఎన్‌సిసి అభ్యర్థి రుక్మిణి అభినందించారు. ఆంధ్ర, తెలంగాణ, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి ఆల్ ఇండియా తల్ సైనిక్ క్యాంప్ న్యూఢిల్లీకి ఎంపికై ఈ నెల 1 నుండి 12వ తేదీ వరకు ట్రైనింగ్ క్యాంపులో పాల్గొని బంగారు పతకం సాధించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డా టి నారాయణమ్మ అభినందించారు.

ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇకి ఉద్యోగోన్నతి



ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఏపీ ఎస్‌పిడిసిఎల్ తిరుపతి జిల్లా సూపరింటెండెంటు ఇంజనీర్ సురేంద్రనాయుడుకు చీఫ్ ఇంజనీర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. తిరుపతి ఆపరేషన్ ఎస్ఇ పి సురేంద్రబాబు నాయుడును ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీసులో ఆపరేషన్, మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీరుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఒకటి రెండు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎన్ఎ సైరాభానుకు డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్మెంట్ పరిశోధన విద్యార్థిని ఎన్ఎ సైరాభానుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె ప్రొఫెసర్ కాత్యాయిని మార్గదర్శకత్వంతో 'ఇంపాక్ట్ అఫ్ టాలెంట్ మానేజ్మెంట్ ఆన్ ఎంప్లాయీస్ పెర్ఫార్మన్స్ ఇన్ఐటి ఇండస్ట్రీ అఫ్ సౌత్ ఇండియా' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు. ప్రస్తుతం ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, తిరుపతి లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా సైరాభానుకు పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

సబ్సిడీపై ఉల్లిగడ్డలు పంపిణీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వినియోగదారులను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం సబ్సిడీపై ఉల్లిగడ్డలు పంపిణీ చేస్తోందని మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డిఎస్ గణేష్ తెలిపారు. పుత్తూరు మార్కెట్ కమిటీ యార్డ్ కార్యాలయంలో సబ్సిడీ ధర పది రూపాయలకే కేజీ ఉల్లిగడ్డలు పంపిణీని ఆయన ప్రారంభించారు. వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పుత్తూరు మార్కెట్ కమిటీ శాఖ కార్యదర్శి తులసి రామ్ మాట్లాడుతూ ఉల్లిగడ్డ అయిపోయినా మళ్లీ లోడు తెప్పించి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, సభ్యులు రమేష్ , ఉమా శంకర్ రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మహేష్‌కు అభినందన సభ



మహేష్‌ను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నాయుడుపేట: మావుళ్ళపాటి మహేష్ కు నాయుడుపేట పట్టణంలోని వైసిపి నాయకులు బుధవారం అభినందన సభ ఏర్పాటు చేసి అతనికి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి ఆత్మీయ అభిమాన అనుచరుడు, విద్యావంతుడు మాజీ తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మావుళ్ళపాటి మహేష్ కి ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సంస్థ తరపున తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా కామిరెడ్డి రాజారెడ్డి కార్యాలయంలో బుధవారం సాయంత్రం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయుడు పేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణా రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్ర రెడ్డి ఇతర వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొని మహేష్ కి పూలమాలలు, శాలువాలతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మావుళ్ళపాటి మహేష్ మాట్లాడుతూ మొదటి నుంచి తన వెనుక వుంటూ తనను ఆదరిస్తూ ప్రోత్సహిస్తూ ముందుకు నడుపుతున్న కామిరెడ్డి రాజారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

ఎంపీడీవోకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి -చిట్టమూరు: ఎంపీడీవో మనోహర్ గౌడ్ కు వీడ్కోలు సభ మండలంలోని మండల అభివృద్ధి కేంద్రంలో ఎంపీటీసీ బద్దిగ వెంకటరమణయ్య సమక్షంలో బుధవారం నిర్వహించారు. మనోహర్ గౌడకు దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట రమణయ్య మాట్లాడుతూ ఈవోపీఆర్డిగా ఇన్చార్జి ఎంపీడీవోగా చక్కని అవగాహనతో అన్ని శాఖలను కలుపుకొని పోతూ మంచి పేరు సంపాదించుకున్నట్లు తెలిపారు. మనోహర్ గౌడ్ ప్రమోషన్‌పై చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు మండలానికి వెళుతున్నందుకు సంతోషంగా, ఎంపిడివోగా వదిలిపోతున్నందుకు బాధ పడుతున్నట్లు సహోద్యోగులు తెలిపారు. కొత్తగా వాకాడు నుంచి చిట్టమూరు ఎంపీడీవో గా ఉమామహేశ్వరరావు విధులలో చేరారు. వారికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : కస్తూర్భా గాంధీ కేంద్ర ట్రష్టు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా టీబీ రోగులకు ఉచితంగా కిట్లు పంపిణీ చేశారు. స్థానిక గాంధీ రోడ్ లోని ఆ ట్రస్ట్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు మాట్లాడుతూ టీబీ రోగులు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తమ వంతు సహకారంగా టీబీ కిట్లను ఉచితంగా పంపిణీ చేసామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, అజయ్ కుమార్ పాల్గొన్నారు.

కరుణాకర్ రెడ్డికి పోలీసుల నోటీసు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి పై అలిపిరి పోలీస్ స్టేషన్ లో మంగళవారం కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. 338/2025 నమోదైన కేసుపై బి.ఎన్.ఎస్ 35(3)కింద అలిపిరి ఎస్ఐ అజిత నోటీసులు అందించారు. పద్మావతి పురంలోని కరుణాకర్ రెడ్డి నివాసంలో ఆయనకు ఈ మేరకు నోటీసులు అందజేశారు. అలిపిరి పోలీసులు ఇచ్చిన నోటీసులను మాజీ టీటీడీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి స్వయంగా తీసుకున్నారు.

ఎంపీడీఓ బాధ్యతలు స్వీకరణ



ప్రజాశక్తి-బాలాయపల్లి: నూతన ఎంపీడీఓ గా దాసరి నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరుజిల్లా మనుబోలు మండలం డిప్యూటీ ఎంపీడీఓ గా పనిచేస్తున్న నారాయణ ఉద్యోగోన్నతిపై బాలాయపల్లి ఎంపీడీఓగా నియమితుల య్యారన్నారు. ఇప్పటి వరకు బాలాయపల్లి ఎంపీడీఓగా ఎంపీడీఓ కార్యాలయం ఎఓ వినీల్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన పట్టణంలోని మిట్టకండ్రిగ వద్ద బుధవారం చోటు చేసుకుంది. వన్ టౌన్ సీఐ గోపి కథనం మేరకు.. రేణిగుంట మండలం ఎస్ఎస్ పురం గ్రామానికి చెందిన రాజ్ కిరణ్, స్నేహితుడు మహేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంలో వ్యక్తిగత పనుల నిమిత్తం శ్రీకాళహస్తి పట్టణానికి వచ్చాడు. పనులు ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా మిట్టకండ్రిగ వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం ఢీ కొంది. ఈ సంఘటనలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న రాజ్ కిరణ్(24) ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. మహేష్(23) స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆటో అదుపు తప్పి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి- చిట్టమూరు: ఆటో అదుపు తప్పి డ్రైవర్ మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. చిట్టమూరు మండలం కోగీలి గ్రామ దళితవాడకు చెందిన కమత మణి (42) భార్య పద్మ 10వ తరగతి చదువుతున్న కుమారుడితో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం మణి యధావిధిగా కొత్తగుంటకు వచ్చి ఆటో నడుపుకుంటూ మధ్యాహ్నం భోజనానికి కోగీలి కి వెళుతుండగా మధ్యలో ఆటో అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్ కు ఢీకొంది. ఇద్దరూ గాయపడ్డారు. స్థానికుల సాయంతో 108కు సమాచారం అందించి హాస్పిటల్ కి తీసుకెళ్లగా మనీ మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్నపాటి గాయాలతో వున్న వారు ఉన్న ప్రయాణికులు తప్పించుకుని వెళ్లిపోయారు. ఎస్ఐ చిన్న బలరామయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

10 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) శేషాచలం అటవీ పరిధి అన్నమయ్య జిల్లా కె.వి బావి అటవీ ప్రాంతంలో 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ సాయి గిరిధర్ ఆధీనంలోని ఏఆర్ ఎస్సై మహేశ్వర నాయుడు బందం స్థానిక ఎఫ్బిఓ నాగేశ్వర నాయక్ తో కలసి కోడూరు పరిధిలోని కె.వి బావి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారని అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున నొక్కోడి గుండం వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకొని వెళుతూ కనిపించారని, వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా పారిపోవడానికి ప్రయత్నం చేశారన్నారు. వారిని వెంబడించి ఇద్దరు స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన వారు తమిళనాడు రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించామన్నారు. ఈ ఘటనపై టాస్క్ ఫోర్సు సిఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

'వ్యక్తిగత దూషణలు అవాస్తవం'

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మ్మపై తాను వ్యక్తి గత దూషణలకు పాల్పడ్డానని ప్రచారం చేయడం పూర్తిగా అవాస్తవమని, తనకు వ్యక్తి గతంగా ఏదైనా ప్రమాదం తలపెడితే ఆ పూర్తి బాధ్యత మంత్రి తీసుకోవాల్సి వస్తుందని ఏపీ కురుబ, కురుమ, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మంత్రి పై వ్యక్తి గత దూషణలు చేయలేదన్నారు.



కూలిన భవనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి నగరంలో పురాతనమైన స్థల భవనం కుప్ప కూలింది. వరుసగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తిరుపతి పట్టణం లోని కోట కొమ్మల వీధిలో పాత ఇల్లు కూలిపోవడంతో ఇంటిలోని ఫర్నీచర్ పూర్తిగా ధ్వంసం అయింది. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న మున్సిపాల్టీ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని జెసిబితో శిథిలాలు తొలగించారు.



నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

- విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం లో వక్తల ఉద్బోధ

ప్రజాశక్తి - క్యాంపస్: విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అధ్యక్షతన విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం అట్టహాసంగా బుధవారం సమావేశ మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమ మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకులుగా ఎన్నికైన విద్యార్థినిలకు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థి జీవిత దశలో ఇంటర్మీడియట్ కౌమార దశ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చక్కటి జీవిత నైపుణ్యాల్ని అందిపుచ్చుకొని విజయాలు సాధించాలని సూచించారు. టిటిడి విద్యాధికారి టి.వెంకటసునీల్ మాట్లాడుతూ మన దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ లాగే చదివే సంస్థలో కూడా ఎన్నికైన విద్యార్థినిలు నాయకత్వ బాధ్యత వహించి విద్యార్థినిల సమస్యలకు చదువుకుంటూ కృషి చేయాలన్నారు. శ్రీ పద్మావతి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పద్మావతమ్మ మాట్లాడుతూ ఎన్నికైన విద్యార్థినిలు బాధ్యతగా మెలగాలని క్రమశిక్షణతో తోటి విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ విద్యార్థి సంఘ ప్రాధాన్యతని తెలియజేసి ఎన్నికైన విద్యార్థినిలకు శుభాశీస్సులతో ఆశీర్వదించి విద్యార్థి దశ నుంచే బాధ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి ఇది చక్కటి వేదికని, అనంతరం విద్యార్థి సంఘం నాయకులుగా ఎన్నికైన వారి చేత ప్రమాణస్వీకారం చేయించి వారికి అతిథులచే చిరు జ్ఞాపికల్ని అందించడమైనది. ఈ కార్యక్రమంలో టిటిడి విద్యాశాఖ సూపరింటెండెంట్ శివ కుమార్, అధ్యాపకురాలు డా.ఉమ, పాలిటెక్నిక్ అధ్యాపకురాలు డా. సరస్వతి, ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు సత్య నారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు, ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి-వాకాడు: మండల పరిషత్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వారు విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా వేడుకలు నిర్వహించాలని తెలపడంతో ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ హిందూ సంప్రదాయం ప్రకారం, విశ్వకర్మను ప్రపంచంలోని డివైన్ ఇంజనీర్ అని పిలుస్తారు అని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆయన గురించి ఎంపీడీవో కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టంపై పరిశీలన

ప్రజాశక్తి-బాలాయపల్లి:

మండలం లోని వెంగమాంబపురంలో పంట నష్టం వాటిల్లిందనే సమాచారంతో ఏవో విజయలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండురోజులుగా వర్షాలతో వచ్చిన గాలులకు వరి పంట నేలకొరిగిందని పంటకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. వరిలో ఎక్కువ నీళ్లు చేరుతుంటే

బెల్టు షాపుల నిర్వహణపై ఎంపీపీ ఆగ్రహం

ప్రజాశక్తి-బాలాయపల్లి: స్థానిక వెలుగు కార్యాలయం సమావేశ భవనంలో బుదవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ బీట్ అధికారి భవాని మాట్లాడుతూ మండలంలోని కొన్ని గ్రామాల్లో కొం దరు అటవీశాఖకు చెందిన భూములను ఆక్రమిస్తున్నారన్నారు. అటవీశాఖ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన లే అవుట్లకు బిల్లులు ఎక్కడ, లే అవుట్లలో ఎన్ని ఇళ్లు పూర్తి చేశారని ప్రశ్నించారు. వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయా శాఖల అధికారులు వివరించారు. ఎంపీడీఓ వినీల్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు ఎప్పుడు శుభ్ర పరిచారో ఎక్కడ సమాచారం లేదన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఓ వైపు బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని చెబుతున్నా మండలంలోని గ్రామాల్లో ఒక్కో గ్రామంలో నాలుగు , ఐదు బెల్టు షాపులు చొప్పున విచ్చల విడిగా ఉన్నాయన్నారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులు బెల్టు షాపుల నిర్వాహకులతో లాలూచి పడ్డారా? అని మండల సభ ద్వారా ప్రశ్నించారు. రాత్రి పగలు తేడా లేకుండా బెల్టు నిర్వహిస్తున్నారన్నారు. బెల్టుల నిర్వహణతో గ్రామాలలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. డిఎస్పీ, సబ్ కలెక్టర్లు మండలంలో బెల్టు షాపులపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సందీప్, ఉప ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



సమావేశం లో పాల్గొన్న అధికారులు, నాయకులు

పామాయిల్ పంట సాగుకు మంచి భవిష్యత్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: రైతులందరూ పామ్ ఆయిల్ పంట సాగు పై ప్రత్యేక దృష్టి పెట్టి సాగు చేస్తే బంగారు భవిష్యత్తు పొందవచ్చని శ్రీ ఎఫ్ ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో ఆశిస్ గోయంక అన్నారు, బుధవారం మండలంలోని గంగిరెడ్డి పల్లి ఎన్టీఆర్ రైతు సేవా కేంద్రంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన నిర్వహించారు. ఈ సదస్సుకు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్తో రైతులు, దేశ భవిష్యత్తుకు నాంది అవుతుందని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా లో 9 మండ లాలలో ఆయిల్ పామ్ సాగును అభి వృద్ధి చేయ డానికి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిణి శివ కుమారి, కంపెనీ జనరల్ మేనేజర్ విజయప్రసాద్, కిలారీ శ్రీనివాస్ ,వెంక ట మురళీ, రైతు లు, తాని కొండ రెడ్డప్ప, దేవ రాజు నాయుడు పాల్గొన్నారు.



పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రావని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని జెడ్పి హైస్కూల్లో నిర్వహించిన స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హి సేవలో ఎమ్మెల్యే పాల్గొన్నారు . గూడూరు పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హి సేవలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. పరిసరాలను శుభ్రం చేశారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ రాబోయే పదిహేను రోజులు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఎక్కడా చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , నాయకులు పులిమి శ్రీనివాసులు , బిల్లు చెంచురామయ్య, చంద్రమౌళి , రహీం, ఇజ్రాయిల్ ,అల్లి భాష ,మోహన్ ,అమరయ్య నాయుడు ,గురవయ్య పాల్గొన్నారు.



అనూహ్య స్పందన

సురప్పకశం తుడా ఫ్లాట్లకు వేలం పొడిగింపు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్:

రేణిగుంట - తిరుచానూరు హైవే సమీపంలో సురప్పకశం వద్ద శ్రీ పద్మావతి నగర్ లేఔట్ లో ఫ్లాట్లకు సంబంధించి 13వ విడత ఈ-వేలానికి విశేష స్పందన లభించింది. 103 ప్లాట్లు అమ్మకం జరిగి సుమారు 37 కోట్ల 80 లక్షల కు పైగా తుడాకు ఆదాయం లభించింది. దీంతో 17వ తేదీన ముగియనున్న ఈ-వేలాను 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ శుభం బన్సల్ తెలిపారు. ఈ లేఔట్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చదరపు గజం 14 వేల రూపాయలు నిర్ణయించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుడా కార్యదర్శి డాక్టర్.యన్.వి. శ్రీకాంత్ బాబు విజ్ఞప్తి చేశారు.

సమస్యలు పరిష్కరించండి

శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాల విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - క్యాంపస్ : గోవిందరాజుల స్వామి ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో సతమత మవు తున్నారని వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. టీటీడీ డీఈఓ స్పందించి కళాశాల సందర్శ నకు రావడంతో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు ఉదయ్ కుమార్ ,ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్జిఎస్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. దాదాపు 15 సంవత్సరాల నుంచి తేలిక పాటి వర్షం వచ్చినా కళాశాల మొత్తం జలదిగ్బంధంగా మారుతోందని, చుట్టుపక్కల ఉన్న డ్రైనేజ్ వాటరు మొత్తం కళాశాల లోపలికి, హాస్టల్ లోపలకి రావడం వల్ల విద్యార్థులు విష జ్వరాలతో డెంగీ ,మలేరియా ,టైఫాయిడ్ వంటి జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా టీటీడీ ఉన్నతా ధికారులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కా రానికి మార్గం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా ఆఫీస్ బేరర్స్ వినయ్, ఓం రాజ్ నగర్ నాయకులు విష్ణు, అశోక్, పవన్, సురేష్ పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

మహిళల ఆరోగ్యమే లక్ష్యం

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల అభివృద్ధి కార్యాలయాలలో బుధవారం రేణిగుంట గ్రామ సర్పంచ్ నాగేశం స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, డాక్టర్ జుబేర్ అహ్మద్, హెల్త్ సూపరువైజర్లు నాగరాజు, కామరాజు, అనూరాధ, సుమశ్రీ, ఎమ్ఎల్హెచ్పిలు,ఇతర ఆరోగ్య సిబ్బంది, ఆశాకార్య కర్తలు ప్రజలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, కుటుంబ వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ మణి రాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎస్‌బిఆర్ పురం గ్రామ పంచాయతీలో, గొల్లపల్లి పీహెచ్సీ డాక్టర్ ప్రవీణ్ అధ్యక్షతన స్వస్థ నారీ, సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి కేన్సర్, రొమ్ము కేన్సర్, గర్భాశ కేన్సర్ వంటి పరీక్షలు నిర్వహించారు. పోషణ అభియాన్ లో భాగంగా మహిళ లకు సరైన ఆహార నియ మాలు, తల్లి బిడ్డల ఆరోగ్యం, వయో వృద్ధుల ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెల్త్ ఎంపీ హెచ్ఇయోమారిటీన్, భాస్కర్, ఎంపీహెచ్ కళావతి, ఏం ఎల్ హెచ్పి స్ కీర్తి జ్యోత్స్న , ఏఎన్ఎం భారతి శివ ప్రసాద్ ఆశ అంగన్వాడీ సిబ్బంది సుబ్బరత్న, వైద్య సిబ్బంది టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


పుత్తూరులో